క్లుప్తంగా

ట్రైసైకిల్ అందజేత



ట్రైసైకిల్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి తదితరులు

కందుకూరు: మండల పరిధిలోని అగర్‌మియా గూడకు చెందిన దివ్యాంగుడు ఈర్లపల్లి జంగా రెడ్డికి ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందజే శారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపిన అనంతరం ఆమె చేతుల మీదుగా ట్రైసైకిల్‌ను ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ధన్నారం అంజి రెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధనుర్మాస తిరుప్పావై ప్రవచనాలు



ప్రవచనాలు తెలుపుతున్న నర్సింహచార్యులు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లోని వేంకటేశ్వర దేవాలయంలో ధనుర్మాస తిరుప్పావై ప్రవచ నాలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసా గుతాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలి పారు. బుధవారం త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్‌స్వామి దివ్య మంగళ శాసనము లతో, తిరుమల తిరుపతి దేవస్థానం, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో హం పీ విరూపాక్ష విద్యారణ్య సంస్థానం ఆధ్వర్యం లో వెంకట నర్సింహచార్యులతో ప్రవచనాలు జరిగాయి. భక్తులు ప్రతి రోజు ప్రవచనాలకు హాజరు కావాలని వారు కోరారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న రవిగుప్తా

హుడాకాంప్లెక్స్: ఆర్యవైశ్య మహాసభ రాజ కీయ కమిటీ జిల్లా చైర్మన్‌గా కొత్త రవిగుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనా రాయణ రవిగుప్తాకు నియామకపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. రాబోయే మండల, డివిజన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులు పోటీ చేయడానికి, రాజకీయంగా ముందుకు రావడానికి తనవం తు కృషిచేస్తానని తెలిపారు. ఈ నెల 5న గుప్తా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు చెప్పారు. తన నియామకానికి సహకరించిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

పహాడీషరీఫ్: పహాడీషరీఫ్ రంగ నాయకుల కాలనీలోని జేరుషలేం కవనెంట్ చర్చిలో బుధ వారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. పాస్టర్ రెవరెండ్.ఎ.మున్యా మోజెస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహిం చారు. 2025వ సంవత్సరంలో దేవుని సన్నిధి అందరిపై ఉంటుందని, ప్రతి కుటుంబం ప్రేమతో, అనురాగంతో జీవించాలన్నారు. కార్యక్రమంలో పాస్టర్ రుబీన్‌నాయక్, హెప్సీ బాబాయి, చిన్ని బ్యూలా పాల్గొన్నారు.

ఘనంగా గీతపారాయణం



గీత పారాయణంలో పాల్గొన్న భక్తులు

కేశంపేట: మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో గల కిషన్ ప్రభు ఆశ్రమంలో శ్రీకి షన్ ప్రభు గీత ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యం లో బుధవారం గీత పారాయణం, విష్ణు సహస్ర నామాలు, హనుమాన్ చాలీసాను భక్తులు పఠించారు. భోదరంగదాసు ఆధ్వర్యం లో పారాయణంను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామస్తులకు గనికిదేవి సుభాష్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కిషన్ ప్రభు ఆశ్రమ పీఠాధిపతి ఆంజనేయులు, కిషన్ ప్రభు గీత ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యపురెడ్డి, జిల్లా అధ్యక్షుడు రంగదాసు, రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు అనసూయ, రంగయ్య, సంతోష్, బాల స్వామి, శ్రీరాములు, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, ప్రమీల, అలివేలు, స్వాతి, అండాలు తది తరులు పాల్గొన్నారు.

విలీనమా.. యథావిధా?

కార్పొరేషన్లు గ్రేటర్‌లో కలవనున్నాయా?
- బడంగ్‌పేట్ జోనల్ కార్యాలయం అయ్యేనా?
- అధికారిక ప్రకటనకోసం పాలకవర్గాల ఎదురుచూపు
- 27తో ముగియనున్న పదవీకాలం
- అయోమయంలో పాలకులు



బడంగ్‌పేట్ పురపాలక భవనం

బడంగ్‌పేట్: మహానగరాన్ని చేరువలోని శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్‌లో విలీనం చేయనున్నారనే ప్రచారంతో కాస్త ఉత్కంఠ నెలకొ న్నప్పటికీ.. మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటనతో కాస్త ప్రశాంత వాతావరణం ఏర్పడింది. ఈ నెల 27వ తేదీతో పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. తొలుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఔటర్ లోపలి కార్పొరేషన్లు, పుర పాలక ప్రాంతాలను జీహెచ్‌ఎంసీలో కలపాలని భావిం చింది. ఆ దిశగా కసరత్తు చేసిన విషయం తెలిసిం దే. ఈ నేపథ్యంలో ఇటీవల అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మొత్తం ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీగా మార్చను న్నామన్న ప్రచారంలో వాస్తవం లేదని, గ్రేటర్‌ను విడగొట్టి 3, 4 కార్పొరేషన్లు చేయడం లేదని స్పష్టత ఇచ్చారు. దీంతో బడంగ్‌పేట కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగనున్నాయని ఆశావహులు ఎదురు చూస్తున్నప్పటికీ.. అధికారికంగా ప్రకటన లేకపోవ డంతో ఉత్కంఠ కొనసాగుతోంది.

సీక్రెట్‌గా సర్వే..

బడంగ్‌పేట కార్పొరేషన్‌ను జీహెచ్‌ఎంసీలో విలీనం చేయనున్నారన్న ప్రచారం కొనసాగింది. దానికి బలం చేకూర్చే విధంగా సంబంధిత ఉన్నతాధికా రులు కార్పొరేషన్ వివరాలను ప్రభుత్వానికి నివే దించినట్లు సమాచారం బయటకు పొక్కడంతో విలీనం నిజమేనని ప్రజలు భావిస్తున్నారు. రికా ర్డులు, సిబ్బంది, సొంత భవనాలు, స్థిరాస్తుల వివరాలు, వార్షిక బడ్జెట్ తదితర అంశాలతో పాటు బడంగ్‌పేట మీదుగా శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు వెళ్తున్న రోడ్లు, ఔటర్‌కు వెళ్లేందుకు ఉన్న రహదారులు తదితర వాటి గురించి స్థానిక అధికారులకు తెలియకుండానే రహస్యంగా సర్వే చేసినట్లు సమాచారం.

జోనల్‌గా బడంగ్‌పేట్..

కార్పొరేషన్‌ను నగరంలో విలీనం చేస్తే.. గ్రేటర్‌ను మూడు భాగాలుగా విభజించనున్నారనే ప్రచారం ముమ్మురంగా సాగుతోంది. ప్రస్తుతం 13 మున్సి పాలిటీలు, కార్పొరేషన్లు గతంలో ఉన్న జీపీ పాత భవనాల్లోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. బడంగ్‌పేట కార్పొరేషన్ పాలన మాత్రం రూ.14 కోట్లతో నిర్మించిన విశాలమైన నూతన భవనంలో సాగుతోంది. తుక్కుగూడ, జల్‌పల్లి, ఆదిబట్ల, పెద్ద అంబర్‌పేట్, మీర్‌పేట్, తుర్కయాంజాల్, ఇబ్ర హీంపట్నం, బడంగ్‌పేట్ పురపాలికలను ఒకటిగా చేసి, ఒక జోనల్‌గా ఏర్పాటు చేయనున్నారని సమా చారం. ఈ లెక్కన ఏడు మున్సిపాలిటీలకు, గ్రేట ర్‌కు అందుబాటులో ఉండి, సొంతంగా పరిపాలన భవనం ఉన్న బడంగ్‌పేటను జోనల్ చేసేందుకు అధికారులు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఏదైనా ఓకే..



మునిసిపాలిటీలు, కార్పొరేష న్లను గ్రేటర్‌లో కలిపినా, యథాప్రకారం కొనసాగినా నష్టం లేదు. ప్రభుత్వ నిర్ణ యాన్ని స్వాగతిస్తాం. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం. ఇప్పటి వరకు విలీనం గురించి మాకు ఎలాంటి సమాచారం రాలేదు. ఏదైనా ఉంటే ప్రజలకు తెలియపరుస్తాం.

– సరస్వతి కమిషనర్

ఎన్నికలు జరుగుతాయా?

మంత్రి ప్రకటనతో కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగు తాయనే నేతలు భావిస్తున్నారు. బడంగ్‌పేట్ కార్పొ రేషన్‌లో 32 డివిజన్లు ఉన్నాయి. ప్రతి డివిజన్‌కు ఓ కార్పొరేటర్ ఉన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో జనాభా పెరుగుదలతో ఓటర్ల సంఖ్య లక్షల్లో పెరి గింది. ఎన్నికలు అనివార్యం అయితే.. మరో రెండు మూడు డివిజన్లు పెరిగి, రిజర్వేషన్లు తారుమారు అయ్యే అవకాశం లేకపోలేదు. 27తో పదవీకాలం ముగియనుండటంతో ఈ లోపు విలీనమా.. యథా విధా అనే స్పష్టత రానుంది.

విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయండి

- డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే వినతి



డిప్యూటీ సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్‌రూరల్: నియోజకవర్గానికి నూతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. బుధ వారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యే శంకర్.. ఉప ముఖ్యమం త్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధి కొన్ని గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోవడంతో, సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లేడ్‌చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్, మల్కపహాడ్, కొందుర్గు మండలంలోని మహదేవ్ పూర్, చెరుకుపల్లి, ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట, చింతగూడ గ్రామాల్లో నూతనంగా 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేయాలని వివరించారు. సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమ స్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మర మ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు కారణం గా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూ ర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లెక్చరర్స్ కాల నీ, ఆలిండియా రేడియో, హయత్‌నగర్, కల్వంచ, రాఘవేంద్ర కాలనీ, మదర్ డెయిరీ, ఆనంద్‌నగర్, కొత్తపేట, విద్యుత్‌నగర్, మోహన్‌నగర్, లక్ష్మీనగర్, విజయపురికాలనీ, ఆర్కేపురం, న్యూ మారుతీనగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ వీరభద్ర నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంట వరకు. 11కేవీ ఫణిగిరి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు. 11కేవీ సాయికాల నీ, చిత్ర లేఅవుట్, బీరప్ప టెంపుల్ ఫీడర్ల పరి ధిలోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు. 11కేవీ సీతా రామాపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు. 11కేవీ విజయనగర్ కాలనీ ఫీడర్ల పరి ధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియో గదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

చేవెళ్ల: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డిని బీఆర్‌ఎస్ చేవెళ్ల నాయకులు కలిశారు. బుధవారం ఆమె నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో అం దరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. అం దరూ బాగా కష్టపడి పనిచేసి, పార్టీని బలో పేతం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో డీసీఎంఎస్ చైర్మన్ పి.కృష్ణారెడ్డి, తంగెడప ల్లి మాజీ సర్పంచ్‌లు రాములు, సత్తయ్య, నాయకులు చందరయ్యగౌడ్, శ్రీపాల్, మాధ వరెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యలపై పోరాడాలి

నవాబుపేట: బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్ బుధవారం బీఆ ర్‌ఎస్ నేత సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు మంచి రోజులు రానున్నాయని నిత్యం ప్రజల్లో ఉండి ప్రజాసమస్యలపై పోరాడాలని హరీశ్‌రావ్ తెలిపారన్నారు.

నేడు వంశీచంద్‌రెడ్డి పర్యటన

ఆమనగల్లు: మున్సిపల్ పరిధి విఠాయిపల్లి గ్రామంలో గురువారం ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విఠాయిపల్లిలో ఇటీవల మృతిచెందిన పార్టీ సీనియర్ నాయకుడు పుల్యానాయక్ కుటుంబాన్ని పరా మర్శించనున్నట్లు పేర్కొన్నారు.

మహార్‌ల పోరాటం మరువలేనిది

సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు ఏర్పుల మల్లేశ్, ఎం.రామస్వామి



యుద్ధవీరులకు నివాళులర్పిస్తున్న సమతా సైనిక్ దళ్ సభ్యులు, తదితరులు

చేవెళ్ల: మహార్ యుద్ధవీరుల పోరాటం ద్వారానే అంటరాని కులాలకు విద్యనభ్యసించే అవకాశం దక్కిందని సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు ఏర్పుల మల్లేశ్, ఎం.రామస్వామి అన్నారు. బుధ వారం నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్ అంబే డ్కర్ విగ్రహం వద్ద సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో భీమాకోరేగావ్ మహార్ యుద్ధంలో అమరులైన యుద్ధవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా చేవెళ్ల నుంచి వెళ్లిన సమతా సైనిక్ దళ్ సభ్యులు పాల్గొని ర్యాలీ నిర్వహించి, నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భీమాకో రేగావ్ యుద్ధం 1818 జనవరి 1వ తేదీన జరిగిం దన్నారు. ఈ యుద్ధంలో అమరులైన యుద్ధవీరు లకు గుర్తుగా మహారాష్ట్రలోని పూణె నగరంలో భీమా నది ఒడ్డున మహార్ యుద్ధ వీరులకు, విజ యానికి గుర్తుగా స్థూపం నిర్మించినట్లు చెప్పారు. మహార్‌ల పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకో వాలని సూచించారు. సమతా సైనిక్ దళ్ ఆర్గనైజిం గ్ సెక్రటరీ రాంచందర్, ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు బి.ప్రభాకర్, చేవెళ్ల మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, ఆలూరు గ్రామ జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు ఎల్లకొండ నర్సింలు, ప్రవీణ్‌కు మార్, తరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

వైభవంగా ఇరుముళ్ల పూజ



పూజలో స్వాములకు ఇరుముళ్లు కడుతున్న గురుస్వాములు

మొయినాబాద్‌రూరల్: ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజుల రవియాదవ్ పేర్కొన్నారు. సేవాగుణంతో మెలగాలని సూచిం చారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురుస్వాములు మహేందర్ యాదవ్, మురళీ ఆధ్వర్యంలో అయ్య ప్ప ఇరుముళ్ల మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, కుమారస్వామికి ప్రత్యేక పూజలు చేసి అయ్యప్పకు నూతన వ స్త్రాలు, పండ్లు సమర్పించారు. అనంతరం గ్రామం లో మాలధరించిన 25 మంది స్వాములకు గురు స్వాములు ఇరుముళ్లను కట్టారు. ఈ పూజా కార్యక్ర మంలో మంజులరవియాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కంజర్ల భాస్కర్, మాజీ సర్పంచ్‌లు ముదిగొండ రాజయ్య, శ్రీహరియాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక



నూతన కమిటీ అధ్యక్షులను సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో బీజేపీ నూతన బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సోమరాజు వెంకటేశ్ ఆధ్వర్యంలో.. నూతన కమిటీ లను బుధవారం ప్రకటించారు. 459 బూత్ కమిటీ అధ్యక్షుడిగా పడమటి మహిపాల్‌రెడ్డి, 460 బూత్ కమిటీ అధ్యక్షుడిగా మల్లగల మహేందర్, 461 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సిరిగిరి క్రాంతిచారి, 462 బూత్ కమిటీ అధ్యక్షుడిగా బైక్ ప్రవీణ్‌యాదవ్, 463 బూత్ కమిటీ అధ్యక్షుడిగా నాయిని శివగౌడ్‌ను నియమించినట్లు పార్టీ నేతలు వెల్లడించారు. అనం తరం సభ్యులకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గంగుల కృష్ణారెడ్డి, గంగుల రవీందర్‌రెడ్డి, మాస న్నగారి వెంకట్‌రెడ్డి, గంగుల వెంకట్‌రెడ్డి, ఇంద్రకం టి రవీందర్‌గౌడ్, పడమటి శ్రీనివాస్‌రెడ్డి, చం ద్రశేఖర్‌రెడ్డి, సాటు మైసయ్య, వీరస్వామిగౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి కల్యాణ్‌కార్ వరుణ్ కుమార్, మాజీ బూత్ అధ్యక్షులు కాంచన శ్రీశైలం, సిరిగిరి కిషోర్‌చారి, బీజేవైఎం నాయకులు ప్రవీ ణ్‌యాదవ్, ప్రశాంత్‌రెడ్డి, గూడెం రాజేశ్, సిరిగిరి వంశీ, కాసుల సాయినాథ్‌రెడ్డి, సదానందంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లోకలా.. నాన్ లోకలా?

- నాయకులకు వీడని స్థానికేతరుల భయం
- స్థానికులకే అవకాశం కల్పించాలంటున్న ఆశావహులు
- మండలంలో రాజుకుంటున్న స్థానిక ఎన్నికల రాజకీయ వేడి



మంచాల మండల కార్యాలయం

మంచాల: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లోకల్ నాయకుల గుండెల్లో నాన్‌లోకల్ గుబులు రేపుతోంది. లోకల్ ముద్దు.. నాన్ లోకల్ వద్దం టూ ఆశావహులు(పార్టీ శ్రేణులు) ఆ రాజకీయ పార్టీల అధిష్టానాలను వేడుకుంటున్నారు. ఎన్నికలు ఏవైనా స్థానికులకే అవకాశం కల్పిం చాలని కోరుతున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో జిల్లా పరిషత్ ఎన్నికల్లో రాజకీయ పలుకుబడి, ప్రజల్లో గుర్తింపు ఉన్నప్పటికీ.. మంచాలలో స్థానికేతరులు సత్తాచాటడం గమనార్హం. 2014 ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఇబ్రహీం పట్నం మండలం (ప్రస్తుతం ఆదిబట్ల) వాసి భూపతిగళ్ల మహిపాల్ గెలుపొందగా.. 2019 ఎన్నికల్లో జనరల్ మహిళ కావడంతో ఆదిబట్ల వాసి మర్రి నిత్య నిరంజన్‌రెడ్డి జెడ్పీటీసీ పీఠం దక్కించుకున్నారు.

హస్తం హవా..

మండల పరిధిలో 23 గ్రామాలున్నాయి. 2019 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 11 పంచాయతీల్లో బీఆర్‌ఎస్, 6 ప్రాంతాల్లో కాంగ్రెస్, 4 గ్రామాల్లో సీపీఎం, రెండింటిలో బీజేపీ అభ్యర్థులు గెలు పొందారు. అదే విధంగా 12 ఎంపీటీసీ స్థానాల్లో సీపీఎం ఒకటి, కాంగ్రెస్ ఐదు, బీఆర్‌ఎస్ ఐదు, బీజేపీ ఒకటి చొప్పున కైవసం చేసుకున్నాయి. తదనంతరం రాజకీయ సమీకరణాలు మారడం తో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ ఎంపీపీ సీటు దక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం హవా కొనసాగడంతో.. ఆ పార్టీ జోష్ పెరిగింది. 23 గ్రామాల్లో 216 వార్డులు ఉన్నాయి. 40,609 ఓటర్లు ఉన్నారు. వారిలో 20,609 పురుషులు, 19,999 స్త్రీలు, ఇతరులు ఒక్కరు ఉన్నారు.

ఇద్దరు ముగ్గురు పోటీ

స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ కాం గ్రెస్‌తో పాటు బీఆర్‌ఎస్‌లో ఆశావహుల సంఖ్య అధికంగానే ఉంది. ఒక్కో పార్టీ నుంచి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. ఇప్పటి నుంచే పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ప్రజల కు చేరువవుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా కొందరు.. పార్టీ పెద్దల ఆశీస్సుల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేసుకుంది. ఇక ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి. దీనికోసం అన్ని రాజకీయ పార్టీల శ్రేణులు ఎదురు చూస్తుండ గా.. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయా పార్టీ లకు తలనొప్పిగా మారే అవకాశం ఉందని రాజ కీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆర్థిక స్తోమత లేదని



ఎన్నికలు ఏదైనా, ఎప్పుడైనా స్థానికే తరులదే పై చేయి అవుతుండటంతో ఈ సారి స్థానికులకు అవకాశం ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కోరుతు న్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు గెలిచినా.. పదవి కాలం అనంతరం వారు పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండ టం లేదని కింది స్థాయి నాయకులు పేర్కొంటున్నారు. నిత్యం ప్రజాసేవలో ఉన్నా.. ఎన్నికల బరిలో నిలబడే ఆర్థిక స్తోమత లేవనే కారణం చేత తమను దూరం చేయడం సరైందని స్థానిక నాయ కులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గెలిచినా, ఓడినా సొంత మండలం వారికే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.

'మార్కెట్ కమిటీ'లో అన్యాయం

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు

మొయినాబాద్: గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ నియామకంలో మొయినాబాద్ మండలానికి అన్యా యం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ.. మం డల పరిధి రైతులు కూరగాయలు, పూలను గుడిమ ల్కాపూర్ మార్కెట్‌కు తరలిస్తారని తెలిపారు. ఆ మార్కెట్‌కు చేరువలో ఉన్న మండలానికి మార్కెట్ కమిటీలో చోటు కల్పించకపోవడం బాధాకరమని, పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత దక్కడం లేదని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని శం కర్‌పల్లి, చేవెళ్ల, షాబాద్ మార్కెట్లలో ఆ మండలాల వారికే పదవులు దక్కాయని వెల్లడించారు. ఇక్కడ మాత్రం అలా జరగడం లేదని వెల్లడించారు. స్థానికేతరులకు పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ముమ్ముం దు పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, పార్టీ పెద్దలు ఆలోచించి మండల నాయకులకు న్యాయం చేయాలని కోరారు.

రైతుల పాట్లు!

- శనగ పంటకోసం పొలం చుట్టూ కంచెవేసి అడ్డుగా చీరలు..
- జంతువుల నుంచి కాపాడుకునేందుకు తంటా



ఎన్కేపల్లిలో సాగు చేస్తున్న శనగ పంట

మోమిన్‌పేట: రైతులు సాగు చేస్తున్న పంటలను జంతువులు, అడవి పందులు, నెమలుల నుంచి కాపాడుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. పంట పొలాల చుట్టూ చీరలు అడ్డుగా కడుతు న్నారు. మందులను స్ప్రే చేయడం, సోలార్ ఫెన్సిం గ్ లాంటివి చేస్తున్నారు. ఇదే తరహాలో మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ రైతు నాగయ్య తన శనగ పంటను కాపాడుకునేందుకు, నెమలులు శనగ ఆకును తినకుండా పొలంలో కర్రలకు గుడ్డలు, చీరలు, కట్టి నిలబెట్టాడు. గాలి వీయడం వల్ల వచ్చేశబ్దంతో నెమలులు రావడం లేదం టున్నాడు. అడవి పందుల నుంచి రక్షణగా పాలి హౌజ్ కవర్లను పొలం చుటూ కట్టాడు. ఇలా అడవి జంతువుల నుంచి రైతులు పంటలను కాపాడుకొం టున్నారని చెబుతున్నారు.

కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి

మొయినాబాద్‌రూరల్: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి అని దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహా దారులు, మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరం పురస్కరించు కొని బుధవారం మండల పరిధిలోని కనకమామిడి వేంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో ఆయన దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు, గ్రామస్తులు కుంభమేళంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నూతన సంవత్సరాన్ని వేడుకగా తీసు కొని కనకమామిడి వేంకటేశ్వరస్వామిని దర్శించు కుంటున్నామన్నారు. ఆలయ అభివృద్ధికి తనవం తు కృషి చేస్తానన్నారు. వేంకటేశ్వరస్వామి దేవా లయ చైర్మన్ కొండా లక్ష్మీకాంత్‌రెడ్డి ఉన్నారు.